# మాదారం వాసులకు పట్టాలిస్తాం

- అభివృద్ధి పనులు చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశా..
- మరోసారి ఆదరించండి..మరింత అభివృద్ధి చేస్తా..
- మాదారం టౌన్‌షిప్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం


తాండూర్: మాదారం టౌన్‌షిప్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తాండూర్, నవంబర్ 23 : సింగరేణి కార్మిక క్షేత్రమైన మాదారం టౌన్‌షిప్‌లో నివసిస్తున్న కార్మికులకు, కార్మికేతరులకు పట్టాలిచ్చి తీరుతామని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మాదారం టౌన్‌షిప్ వచ్చిన ఆయన గ్రామంలోని కాలనీలో సర్పంచ్ ధరావత్ సాగరిక మంగీలాల్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. అనంతరం టీబీజీకేస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నికల సమయంలో డబ్బుల సంచులతో వలస వచ్చి ఓట్లు కొని గెలుస్తామనుకునే వారికి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. చెన్నూర్‌లో ఐదు సార్లు ఓడిపోయిన వినోద్ అక్కడ పోటీ చేసే ముఖం లేక బెల్లంపల్లిలో పోటీ చేస్తున్నారన్నారు. ఆయన గెలిచిన ఓడిన హైదరాబాద్‌కే పరిమితం అవుతారని, నిత్యం ప్రజల్లో మీలో ఒకడిగా ఉండే నాకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికలు వినోద్‌కు దుర్గం చిన్నయ్యకు కాదని ఓ సామాన్య రైతు బిడ్డకు పెట్టుబడిదారుడికి జరుగుతున్న ఎన్నికలన్నారు ఎన్నో ఏళ్లుగా మాదారం టౌన్‌షిప్ వాసులు ఎదురుచూస్తున్న ఇళ్ల పట్టాల అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించినట్లు తెలిపారు. ఈ సారి తప్పకుండా ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నయ్యకు అండగా నిలవండి**

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, బెల్లంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన దుర్గం చిన్నయ్యకు ప్రజలు జరిగిన అభివృద్ధిని చూసి అండగా నిలవాలని ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి కోరారు. గురువారం బోయపల్లిలో మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, భీమ రాజ్‌కుమార్, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, ఏల్పుల శంకర్, కాసిపేట గ్రామంలో పూసాల ప్రణయ్‌కుమార్, చీర్ల నారాయణ, గొర్లపల్లి విజయ్, కత్తెర్లలో సాలిగామ బానయ్య, మాసాడి శ్రీదేవి, రేచినిలో ఎంపీటీసీ మొగిలి శంకర్, నర్సాపూర్, పలు గిరిజన గ్రామాల్లో ఉప సర్పంచ్ మడావి ప్రభాత్‌రావ్, వార్డు సభ్యుడు ఆత్రం కన్నయ్య, బాబురావ్, గిరిజన నాయకులు తలండి తిరుపతి, టేకం గంగు, తొడసం సోము బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దుర్గం చిన్నయ్య కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


వేమనపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న కోలి వేణుమాధవ్‌రావు

**స్థానిక నాయకుడితోనే నియోజకవర్గ అభివృద్ధి**

బెల్లంపల్లి, నవంబర్ 23: ఐదేళ్లకోసారి వచ్చే నాయకుడు కాకుండా స్థానికంగా ఉండే నాయకుడిని ఎన్నుకుంటేనే నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఏర్పాటు చేసిన రోడ్డు షోలో మాజీ మంత్రి బోడ జనార్దన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సూటుకేసులతో వచ్చే సంక్రాంతి గంగెరెద్దుల కల్లిబొల్లి మాటలు విని ప్రజలు మోసపోవద్దని సూచించారు. తొమ్మిదేళ్ల పాలనలో వార్డు ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలని సూచించారు. విద్యుత్ వెలుగులు, సీసీ రోడ్లతో వార్డు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు నూనెటి సత్యనారాయణ, సబ్బని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


బెల్లంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**వేమనపల్లి మండలంలో..**

వేమనపల్లి,నవంబర్ 23 : మండల కేంద్రంతో పాటు నీల్వాయి, నాగారం, సూరారం గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేసి బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కోలి వేణుమాధవ్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ వెంకటేశం, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ తలండి భీమయ్య, మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేశం, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ సర్పంచులు కుబిడె మధుకర్, తలండి స్వరూపారాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భీమిని మండలంలో..**

భీమిని, నవంబర్ 22 : బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా కోరారు. గురువారం మండలంలోని మల్లీడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గం చిన్నయ్య బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యం సుదర్శన్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ బలగం సంతోష్, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్‌గౌడ్, సర్పంచ్ ఎల్లాగౌడ్, నాయకులు పుల్లూరి శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెన్నెల మండలంలో..**

నెన్నెల, నవంబర్ 23: నెన్నెల మండలంలోని జంగాల్‌పేట, ఖర్జీ. దమ్మిరెడ్డి పేట, చిత్తాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను చూపిస్తూ అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. స్థానికుడైన మండలానికి చెందిన వ్యక్తి నిత్యం అందు బాటులో ఉండే దుర్గం చిన్నయ్య ను గెలిపించాలని డబ్బు సంచులతో వచ్చే వారిని నమ్మవద్దని సూచించారు. మళ్లీ సీఎం కేసీఆర్ సార్ గెలిస్తే బీఆర్ఎస్ సర్కారు గెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, మేకల మల్లేశ్, అశోక్ గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, ఇబ్రహీం, కొడిపే శంకర్, తోట మధు, సర్పంచ్‌లు సత్యనారాయణ, పద్మ, బాపు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సోమగూడెంలో ఇంటింటా ప్రచారం**

కాసిపేట, నవంబర్ 23 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలా గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోని సిద్ధయ్య, కుక్క రాంచందర్, మాడ గోపాల్, చుంచు లింగయ్య, మునిమడుగుల రాజయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.


కాసిపేట మండల కేంద్రంలో ప్రచారం..

**పెద్దనపల్లిలో..**

కాసిపేట, నవంబర్ 23 : కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెల్లి శ్రావణ్ కుమార్, చింతల భీమయ్య, పులికోట వంశీకృష్ణ, చింతల రమ, బచ్చన మనోహర్‌రెడ్డి కనకయ్య, నవీన్, బైరి శ్రీనివాస్, తిప్పరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.


తాండూర్ : కాసిపేటలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ ప్రచారం..

**కాసిపేట మండల కేంద్రంలో...**

కాసిపేట, నవంబర్ 23 : మండల కేంద్రంలోని కాసిపేట గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, సర్పంచ్ దరావత్ దేవి, ఉప సర్పంచ్ పిట్టల సుమన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**కార్మికులకు అండగా..గులాబీ జెండా**

బెల్లంపల్లి, నవంబర్ 23: సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండగా గులాబీ జెండా ఉందని బీఆర్ఎస్ నాయకులు సబ్బని కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సంఘటిత, అసంఘటిత కార్మికులతో మాట్లాడారు. కార్మికులకు అండగా ఉంటూ సీఎం కేసీఆర్ విభిన్న పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ దుర్గం చిన్నయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, శేఖర్, బర్ల స్రవంతి, మిట్టపల్లి కుమార్ రమేశ్, రాజం, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.


నెన్నెల : జంగాల్‌పేటలో..


భీమిని : మల్లీడిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా


కాసిపేట : సోమగూడెం ప్రచారంలో..